# Health Camp conducted at Dravidian University

తేది: 12.11.2019

ద్రావిడ విశ్వవిద్యాలయం హెల్త్ సెంటర్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మంగళవారం వర్శిటీ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో కుప్పం పిఇఎస్ ఆస్పత్రి వైద్య సిబ్బంది వారి సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని వర్శిటీ ఉపకులపతి ఆచార్య జి.లోకనాథరెడ్డి గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేడు ప్రపంచ వ్యాప్తంగా పెరిగిపోతున్న వాయు, శబ్ద కాలుష్యాలు, మానసిక ఒత్తిడి కారణంగా ఆరోగ్యం విషయంలో ప్రతి ఒక్కరూ ఎక్కువ శ్రద్ధ, జాగ్రత్తను చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కుప్పం ప్రాంతంలో ఆరోగ్యంపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ద్రావిడ విశ్వవిద్యాలయంతో పాటు ఇతర ఎన్జీవోలు, పిఇఎస్ లాంటి వైద్య విద్యా సంస్థలు అన్నింటిపై ఉందన్నారు. రాబోయే రోజుల్లో విశ్వవిద్యాలయంలోమెగా హెల్త్ క్యాంపు నిర్వహించడం ద్వారా ఈ ప్రాంతంలో ప్రజలకు వైద్య సేవలు అందించడానికి అనేక సంస్థలతో సంప్రదింపులు జరుపుతున్నామని అన్నారు. అనంతరం ద్రావిడ విశ్వవిద్యాలయ కులసచివులు ఆచార్య టి.అనురాధ గారు ప్రసంగించారు.

ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించిన ఈ శిబిరంలో మొత్తం 220 మంది విద్యార్థులు, సిబ్బంది ఉచితంగా వైద్య పరీక్షలను నిర్వహించుకున్నారు. వీరిలో 60 మందిని మరిన్ని వైద్య పరీక్షల నిమిత్తం పిఇఎస్ ఆస్పత్రికి సిఫారసు చేసినట్లు వైద్యులు తెలిపారు.

ఈ వైద్య శిబిరంలో భాగంగా పిఇఎస్ ఆస్పత్రి జనరల్ మెడిసిన్, ఆర్థోఫెడిక్స్ అండ్ డెంటిస్ట్రీల విభాగాలకు సంబంధించిన వైద్యులు డా.శ్రీధర, డా.ప్రవీణ్, డా.సుదీప్‌లు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో వర్శిటీ విద్యార్థినీ విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు, బోధన బోధనేతర సిబ్బంది పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

ఈ కార్యక్రమంలో దూరవిద్యా విభాగ సంచాలకులు డా.ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి, ఆచార్య సత్యవాణి, ఆచార్య శారద, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.చిన్నరెడ్డయ్య, డా.వి.పళణి, డా.కేశవమూర్తి, వర్శిటీ హెల్త్‌సెంటర్ వైద్యులు శశిధర్, సిబ్బంది ప్రతిభ, నదియా తదితరులు పాల్గొన్నారు.


National Service Scheme (NSS)
Mahatma Gandhi 150th Birth Anniversary
DRAVIDIAN UNIVERSITY KUPPAM
Tree Plantation



